

పుస్తకావిష్కరణ సభ

# బాలబంధు బి.వి. నరసింహారావు

## సంపూర్ణ రచనల సంకలనాలు

**గురువారం ఆగస్టు 15, 2013 సా॥ 4.45 ని॥లకు**

**పి.బి. సిద్ధార్థ ఆర్ట్స్ కాలేజి కాన్ఫరెన్స్ హాలులో**

సిద్ధార్థ నగర్, విజయవాడ

సభాధ్యక్షులు

**శ్రీ పన్నాల సుబ్రహ్మణ్య భట్టు**

పుస్తకావిష్కరణ

**శ్రీ మండలి బుద్ధప్రసాద్**

మాజీ మంత్రివర్యులు

సభా పరిచయం

డా॥ **వెలగా వెంకటప్పయ్య**

సాహిత్యప్రియులకు ఇదే మా ఆహ్వానం

దేవినేని సీతారావమ్మ ఫౌండేషన్

తెన్నేరు 521 260, కంకిపాడు మండలం, కృష్ణాజిల్లా

# యక్ష ప్రశ్నలు

చిట్టి ప్రశ్నలు గట్టి ప్రశ్నలు
చిన్ని ప్రశ్నలు ఎన్న తగినవి
చిట్టి చిన్నీ కలిసి తాతను
పట్టుకొని పలు ప్రశ్న లడిగిరి
లక్ష ప్రశ్నలు! యక్ష ప్రశ్నలు !!
పిట్ట లెందుకు మాట లాడవు?
చెట్టు లెందుకు మసల నేరవు?
నీటి లోపల తిరుగు చేపలు
నేలపై తిరుగాడ వెందుకు?
సూర్యు డెందుకు వేడి నిచ్చును?
చంద్రు డెందుకు చలువ నిచ్చును ?
అగ్ని నార్పెడు నీరమే తా
నగ్ని చే హరియింప బడు నెటు ?
కారు చీకటి కాన బడనిది
కాంతి వెలుగున కాన బడు నెటు ?
కలలు కలుగుట కేమి హేతువు ?
కనుల నశ్రుల కేమి హేతువు ?
పూల కెందుకు రంగు లుండును?
గాలి ఎందుకు వీచు చుండును?
రెక్కలుండుట పిట్ట లెగురును
రెక్కలుండియు పిల్ల లెగరరె?
ఎందు కుందురు కొంద రెరుపుగ
కొంద రేమో నలుపు గాను ?
ఎందు చేతను వాడుచుందురు
అందరూ కుడి చేతి నెక్కువ ?
అద్దమున ముఖ మెందు కగపడు?
సద్దు ఎందుకు మనకు వినబడు ;
చుక్క లెక్కడ దాగు పగలు ?
సూర్యుడెక్కడ కేగు రేలు?
ఆక లందరి కుండు నెందుకు?
అన్న మందరి కుండ దెందుకు ?